కథ

# అమృత ఘడియలు

''ఆరుగంటల వరకు ఆడుకుని వెంటనే ఇంటికి వచ్చేయమన్నానుకదా! ఇప్పుడు టైమెంతయిందో తెలుసా? ఎందుకింత ఆలస్యం? నిన్ను రెసిడెన్షియల్ స్కూల్లో జాయిన్ చేయిస్తేగానీ బుద్ధిరాదు.''

ఒక్కగానొక్క కొడుకు గౌతమ్ వంక తీక్షణంగా చూస్తున్న కోడలు సుచిత్ర వాగ్ధాటికి నివ్వెరపోయారు గాయత్రి, చంద్రశేఖర్‌లు.

పాలుకారే పసివాడి స్వేచ్ఛని అడ్డుకుని దోషిలా నిలబెట్టి మాట్లాడ్డం సమంజసంగా అనిపించలేదు.

ఈ పసితనంలోనే ఆటలు. అన్నెంపున్నెం ఎరుగని స్నేహాలు. పసిపిల్లలకు అంతులేని తృప్తిని కలిగిస్తాయి. భవిష్యత్‌లో బంగారు జ్ఞాపకాలుగా నిలిచిపోతాయి. ఏదో తప్పు చేసినట్లు ఇలా ఆ చిన్నారి మనసుని గాయం చేయడం మిటి?

అప్పటికే చిన్నబుచ్చుకున్నట్లు గౌతమ్ తల వంచుకుంటూ అన్నాడు.

''సునీల్ వాళ్లింటి ముందు పెద్ద గ్రౌండ్ వుంది. అక్కడ ఆడుకుంటుంటే టైమ్ తెలీలేదమ్మా.''

అప్పటికే సుచిత్ర మొహంలో రంగులు మారాయి.

''చేసిన తప్పులు చాలక జవాబులు కూడా చెబుతున్నావు. ఒకప్రక్క ఉద్యోగం తోను, మరోప్రక్క ఇంటిపనితోనూ సతమతమవుతున్నాను. మధ్యలో తోకలా నీ బాధ్యత ఒకటి. నీకు మంచి మార్కులు రాకపోతే మీ నాన్న నన్నాడిపోసుకుంటారు. నిన్నింక ఇంట్లో ఉంచితే లాభంలేదు'' అంటూ గౌతమ్ చెంప ఛెళ్ళుమనిపించింది.

అంతే! ''అమ్మా'' అంటూ ఆ పసివాడు గబుక్కున వెళ్లి గాయత్రి ఒళ్లో తల దాచుకున్నాడు.

కోడలి ప్రవర్తనకి చంద్రశేఖర్ మనసు కలుక్కుమంది.

కొడుకు చేసిన చిన్న తప్పుకి ఇంత కఠినంగా శిక్ష విధించిన కోడల్ని చూసి ఇంకాగలేకపోయింది గాయత్రి.

''పిల్లలమీద ఆధిపత్యం చెలాయించడానికి ఇంకో మార్గం లేదా? ఆప్యాయత, అభిమానం పంచి మన వైపు రికం నిలబెట్టుకోవాలిగానీ పసికందు శరీరాన్ని మనసుని గాయంచేసి మనం పెద్దవాళ్ళమని రుజువు చేసుకోనక్లేదు.''

జరిగిందంతా గమనిస్తున్న శ్రీనివాస్ ప్రేక్షకుడిలా ఉండిపోయాడు.

చంద్రశేఖరం మాత్రం మనవడి తల నిమురుతూ దీర్ఘంగా నిట్టూర్చాడు.

అపార్ట్‌మెంట్ కల్చర్‌కి అలవాటుపడుతున్నాం అంటుంటారు తప్ప వీటిల్లో ఇమడలేని పిల్లల మనస్తత్వం ఎంతలా తల్లడిల్లిపోతోందో ఆలోచించరు.

గంపెడు పుస్తకాలు, హోమ్‌వర్క్, ఇంట్లో వాదండన. ఇంక చిన్నారి మనసులకు స్వేచ్ఛ ఏది?

అత్తగారివైపు నిర్లక్ష్యంగా చూసి విసురుగా బెడ్రూమ్‌లోకి నడిచింది సుచిత్ర. టీవీ సౌండ్ అపార్ట్‌మెంట్ అంతటా ప్రతిధ్వనిస్తోంది.

ఆ రాత్రి గోరుముద్దలు తినిపిస్తూ పేదరాసిపెద్దమ్మ కథలు చెబుతూ అన్నం పెడుతున్న గాయత్రితో అన్నాడు గౌతమ్-

''నానమ్మా! నేను నీ దగ్గర చదువుకుంటాను. అమ్మ ఎప్పుడూ టీవీ దగ్గర కూర్చుని సీరియల్స్ చూస్తుంటుంది. నాకేం కావాలో నేనే వడ్డించుకోవాలి. నువ్వు ఎన్నో కథలు చెప్పి కడుపునిండా పెడుతున్నావు.''

కళ్లల్లో నీళ్ళు చిప్పిల్లాయి గాయత్రికి.

ఎక్కడుంది లోపం? తల్లి తనయుల బంధాలు కాలానుగుణంగా ఇంతలా బలహీన పడుతోందెందుకు?

సమాన హక్కులు పేరుతో స్త్రీ సాధిస్తుందేమిటి? ఇంటిని, కన్నబిడ్డని నిర్లక్ష్యం చేసి అనుబంధాలకు, ఆదరాలకు దూరంగా ఉండి ఏం ప్రయోజనం పొందుతుంది? అసలైన బంధాలన్నింటిని వదులుకుంటే జీవితంలో మిగిలిందేమిటి?

గౌతమ్ తల నిమురుతూ అంది గాయత్రి ''తప్పకుండా కన్నా! నువ్వు మా దగ్గరే చదువుకుందువుగాని!''

ఆ సంభాషణ వింటూ భోజనం చేస్తున్న చంద్రశేఖరం మనసులో పరవళ్ళు తొక్కే ఆలోచనలు గతం వైపు పరుగులు తీసాయి.

ఇంటిముందు పెద్ద మండువాలో తను తోటిపిల్లలతే ఆడేవాడు. తర్వాత గోదారి కాలువ ఒడ్డున, పొలాల గట్లు మీదా గంతులేస్తూ గాలిపటాలెగరేసేవారు.

వినాయక చవితి ఉత్సవాల్లో, దసరా ఉత్సవాల్లో సందడంతా తమదే. ఎంతసేపు ఆడేవారో అంతసేపు చదివి హాయిగా నిద్రపోయేవారు. తర్వాత ఎందరో విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దే మాస్టారిగా మంచి పేరు తెచ్చుకున్నారు.

ఇప్పుడు మనవడి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా కనిపిస్తుంటే పరిష్కారం కోసం ఆలోచించసాగాడతను.

ఆ మర్నాడు తప్పు చేసిన వాడిలా తల దించుకున్న శ్రీనివాస్ వంక ప్రశ్నార్థకంగా చూసాడు చంద్రశేఖర్.

''నాన్నా! ఈరోజు గౌతమ్‌ని రెసిడెన్షియల్ స్కూల్లో జాయిన్ చేయడానికి నిర్ణయించుకున్నాను. మీరు మరోలా భావించుకోకపోతే మిమ్మల్ని కూడా వృద్ధుల ఆశ్రమంలో ఉండమని సుచిత్ర చెప్పింది.''

కొడుకు వైపు చిరునవ్వుతో చూసాడు చంద్రశేఖరం అతడు తల వొంచుకున్నప్పుడే కోడలికి, పరిస్థితులకి ఎంతలా తల వంచాడో అర్థం చేసుకున్నాడు.

''పల్లెలో పొలాలు, ఇల్లు అమ్మి పట్నానికొచ్చింది నీ దగ్గర శాశ్వతంగా ఉండాలని కాదు, కన్న పేగు చంపుకోలేక నిన్ను చూసి వెళదామని వచ్చాను. ఈ మధ్యనే సిటీకి దూరంగా ఓ ఇల్లు కొనుక్కున్నాను. సాయంకాలమే గాయత్రి నేను అక్కడికి వెళ్లిపోతున్నాం. ఇంటికి చిరుదీపంలా వున్న కొడుకే నీకు భారమైనప్పుడు కొడిగట్టిన దీపాల్లా వున్న మేము నీకు భారంగా ఉంటామా?''

శ్రీనివాస్ ముభావంగా ఉండిపోయాడు. ఎవరికెలా నచ్చచెప్పాలో తెలీడంలేదు. సుచిత్ర మాటకెదురు తిరిగితే ఇంటిని రణరంగం చేస్తుంది. ముందు ముందు ఎదురయ్యే పరిస్థితులే ఆమెకు గుణపాఠం చెబుతాయని ఆమె మాటలకు తల వొంచుతున్నాడు.

★★★

ఆ డాబామీద నిల్చుని చూస్తే సముద్రం ఆకాశంలో కలిసిపోయినట్లనిపిస్తుంది. సముద్రపు ఒడ్డున పిల్లల కేరింతలు, మరోపక్క బంతులాటలు.

ఇంటిముందు పూలమొక్కలు కళకళలాడుతూ ముగ్గులు పెట్టిన అరుగుమీద వాలుకుర్చీలో పేపర్ చదువుతున్న తాతయ్య, పెరట్లో తులసి మొక్క ముందు దీపం వెలిగిస్తున్న నానమ్మ...ఇదంతా చూస్తున్న గౌతమ్ తండ్రితో ఏడుస్తూ అన్నాడు.

శ్రీనివాస్ మళ్లీ తల దించుకున్నాడు. తండ్రి మౌనం గమనించిన గౌతమ్ చంద్రశేఖరం చేయందుకుంటూ అన్నాడు ''తాతయ్యా! నీ దగ్గరుండి బుద్ధిగా చదువుకుంటాను.''

వెంటనే చంద్రశేఖరం గౌతమ్‌ని ముద్దు పెట్టుకుంటూ అన్నాడు.

''శ్రీనివాస్! నీకు కన్నవాళ్ళు, కన్నకొడుకు భారం గానీ నాకు మనవడు భారం కాదు. లెక్చరర్‌గా ఎంతోమందికి చదువు చెప్పాను. నా వంశాంకురాన్ని తీర్చిదిద్దలేనా? జరుగుతున్న ప్రతి పరిణామానికి నువ్వు తప్పు చేసినట్లు తల దించుకోనక్కర్లేదు. నువ్వు తలెత్తుకుని తిరిగేటట్లుగా నీ కొడుకుని తయారుచేస్తాను.''

శ్రీనివాస్ కళ్ళు చెమ్మగిల్లాయి. ''నాన్నా! నీ రుణం తీర్చుకోలేను. త్వరలోనే సుచిత్ర మనసు మారుతుందని ఆశిస్తున్నాను.''

''రక్తసంబంధం వున్నవాళ్ళ దగ్గర రుణాల ప్రసక్తి ఎందుకురా? గౌతమ్ ఇంట్లో తిరుగాడుతుంటే నీ బాల్యం మాకు జ్ఞాపకం వస్తోంది. మా శేష జీవితానికి వాడు కొండంత అండ. వాడి గురించి దిగులు పెట్టుకోకు. పిల్లలెంత స్వేచ్ఛగా పెరిగితే వాళ్ల మనసంత వికసిస్తుంది'' చంద్రశేఖరం కొడుక్కి నచ్చచెప్పారు.

కన్నవాళ్ళ భారాన్ని మోయడానికి బదులు తన కొడుకుని వాళ్లకి బాధ్యతగా అప్పగించి వెడుతున్నాడు. ఏమిటో ఈ జీవితం? లోలోపలే బాధపడుతూ గౌతమ్‌ని తండ్రి దగ్గర ఉంచడానికి నిశ్చయించుకున్నాడు.

★★★

దీపావళి పండుగ మూడు రోజులుందనగా కొత్త చీర కొనుక్కోవడానికి బజారుకెళ్లింది సుచిత్ర. ఇప్పుడు ఇంట్లో ఏ పనిలేదు, బాధ్యతలులేవు. ఎన్నాళ్లనుండో స్నేహితురాలు అమృతని చూడాలని చీర కొనుక్కుని సరాసరి వాళ్లింటికెళ్లింది.

దీపావళి సంబరమంత ఇంట్లో ప్రస్ఫుటంగా కనిపిస్తుంటే లోలోపలే ఆశ్చర్యపోయింది. అమృతని చూసి ఎన్నా


ళ్ళయిందో? ఎంతమంది పిల్లలో మరి. ఇన్ని ాబులు కొన్నారు?

వంటింట్లో స్వీట్సు తయారుచేస్తున్న అమృ హాల్లోకొచ్చిన సుచిత్రని చూస్తూ అమాంతం వాటేసుకుం

యోగక్షేమాలయ్యాక సుచిత్ర అమితాశ్చర్యం అంది "మీ ఇల్లు పండుగలా ఉంది. పదిమంది పిల్లల వాళ్ళు కూడా ఇన్ని మతాబులు కొనరు. నీ పిల్లలేరి?"

అమృత నవ్వుతూ పక్క గదిలోకి సుచిత్రని కువెళ్లింది. ఎదురుగా అమృత భర్త ప్రకాష్ చెబుతున్న కథలు వింతగా వింటూ మతిస్థిమితం లేని బాబు, వాడికి బిస్కెట్లు, స్వీట్లు తిని పిస్తూ ఉత్సాహంగా పిట్టకథలు చెబుతున్న ప్రకాశ్‌ని చూసి మరీ ఆశ్చర్యపోయింది సుచిత్ర.

వ ల్లీ హాల్లో



కొస్తూ బాధగా అంది "బాబుని మెంటల్ స్పటల్లో జాయిన్ చేయ లేకపోయావా?"

దిగ్భ్రాంతిగా ఆ మాటలు విన్న అమృత హంలో బాధాఛాయలు తొంగిచూసాయి.

"యంత్రంలో పనిముట్టు పాడైతే అవతల సినట్లు పిల్లలు బాగా పుట్టకపోతే ఎక్కడో వదిలేస్తామా? బంధాలకు అర్థం ఏమిటసలు? ఈ రోజు వాణ్ణి నిర్యంగా ఎక్కడో వదిలేస్తే రేపు మనం బాగులేకపోయినా న జీవితాలు అలాగే ఉంటాయి. మనల్ని ఎవరు ప్రేమిస్త? గౌతమ్‌ని ఎక్కడో చదివిస్తున్నామని శ్రీనివాస్‌గారు అమ న చెప్పినప్పుడే అనుకున్నాను. మన పిల్లలు మనకు వేంటి సుచిత్రా! వందలకొద్దీ పిల్లల్ని ఆ రెసిడెన్షియ యాజమాన్యం భరిస్తున్నప్పుడు మన బాబుని మనం పెలేమా? వాళ్ళ ఇష్టాలకు వ్యతిరేకంగా ఎక్కడో జాయిన్ చే ముందు ముందు మనమీద అభిమానం వుండదు. మ తల్లిదండ్రులు మనల్ని ప్రేమగా పెంచారు. అంతకు రెట్టింపు ప్రేమని పిల్లలకివ్వడానికి ప్రయత్నించాలి. బా తలవల్ల ఏర్పడిన బాంధవ్యం ఎంతో గొప్పది. బాంధవ్యం వైపోతే మిగిలేది ఒంటరి బ్రతుకే. అందులో జీవితానికి రమార్థముంటుందా? అసలు జీవితమే మృగ్యం కాక మటి?

"తల మీద వేయి పిడుగులు పడినట్లయింది సుచిత్రకి.

"నా కొడుకు మతిస్థిమితం లేనివాడే కావచ్చు. కానీ వాడు బ్రతికినన్నాళ్ళు అందరి పిల్లల్లాగే బాగా పెంచి మానసిక తృప్తి పొందాలనుకున్నాం. వాడికే ముందు కొత్త బట్టలు, దీపావళి

పండుగ ఎంత బాగా ఎంజాయ్ చేస్తాడో? అతను నేను చిన్నపిల్లలవుతాం. ఆ రోజు వాడు గొప్ప ఆనందాన్ని అనుభవిస్తాడు."

సుచిత్ర మరి వినలేకపోయింది. చేతిలో కొత్త చీరని ఎక్కడో విసిరేయాలనిపిస్తోంది.

"నేను హాస్టల్లో వుండను" ఏడుస్తున్న గౌతమ్ రూపం కళ్లముందు మెదులుతుంటే బరువెక్కిన హృదయంతో ఇంటికి బయలుదేరింది.

★★★

"రెసిడెన్షియల్ స్కూళ్లు మంచివి కావని చెప్పను. అందులో ఉండడానికి ఇష్టపడని పిల్లల్ని బలవంతంగా అక్కడ చేర్చడం మంచిదికాదు. పిల్లల్ని ముఖ్యంగా స్వేచ్ఛాయుతుల్ని చేయాలి. అన్ని పరిమితుల నుండి అన్ని బంధనాల నుండి వాళ్లని విముక్తుల్ని చేయాలి. అటువంటి స్థితి వాళ్లకి పరిపూర్ణమైన ఆనందాన్ని ఇస్తుంది. స్వేచ్ఛ ఇచ్చినప్పుడే ఎవరి మార్గం వాళ్ళు తెలుసుకుంటారు. జిడ్డు కృష్ణమూర్తి తన ప్రసంగాలలో అంటారు 'మనిషిని సంపూర్ణంగా, నిర్నిబంధంగా విముక్తిడిని చేయాలి'. స్వేచ్ఛ వున్న వ్యక్తిలో ప్రేమ వుంటుంది. ఈకాలం పిల్లలకు తల్లి గర్భంలో ఉన్నప్పుడు మాత్రమే తల్లితో అనుబంధం ఏర్పడుతుంది. తర్వాత చైల్డ్‌కేర్ సెంటర్లు, రెసిడెన్షియల్ స్కూళ్ళు, కాలేజీలు, ఉద్యోగం...ఇలా పిల్లలకు తల్లి దండ్రులకి దూరం ఏర్పడుతుంది. అయినవాళ్ళనే ప్రేమించకపోతే చుట్టూ వున్నవాళ్ళని అభిమానిస్తామా? తల్లి ద ం

ద్ర ం లు తమ సుఖం కోసం పిల్లలకి ప్రేమ పంచివ్వడం లేదు. ఆ చిన్నారుల ప్రేమ పొందడంలేదు. బాధ్యతలు బాంధవ్యాన్ని పెంచుతాయి. ప్రేమని, తృప్తిని ఇస్తాయి. జీవితం సార్థకం కావడానికి అందరి ప్రేమను పొందడంలో ఉన్న ఆనందం మరెందులో ఉంటుంది? ఆత్మీయులను, కన్నవాళ్ళని, పిల్లల్ని దూరం చేసుకుంటే ఈ ప్రేమ లభిస్తుందా? ఇంక అందర్నీ ప్రేమించి వసుధైక ప్రేమని పొందగలమా?"

చంద్రశేఖరం మాటలు వింటూ ధారాపాతంగా కారుతున్న కన్నీటిని తుడుచుకుంటూ పశ్చాత్తాపంతో చేతులు జోడించింది సుచిత్ర.

"మావయ్యా! నా కళ్ళు ఇప్పుడు పూర్తిగా తెరుచుకున్నాయి. మీ బాధ్యతలు, గౌతమ్ సంరక్షణ అంతా మేమే భరిస్తాం. మీ కష్టసుఖాల్లో మేమిద్దరం పాలుపంచుకుంటాం. నన్ను మన్నించండి. ఇక ముందు అందరి అభిమానానికి పాత్రురాలినవుతాను."

గాయత్రి కోడలిని ఓదారుస్తున్నట్లుగా ఆమె చేయందుకుంది. "అమ్మా" అంటూ గౌతమ్ సుచిత్ర ఒడిలో తల దాచుకోగానే సుచిత్ర కళ్లల్లో దీపావళి సంబరం ప్రస్ఫుటించింది.

★

**విశ్వనాథ రమ**